# మిత్రుల మిషనరీ సమాచారం

fmpb

Volume 12 | Issue 4 | ఏప్రిల్ 2022

**ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందముకొరకై**
**అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని**
**సింహాసనముయొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.**
(హెబ్రీ 12:2)





*తన మరణ దినాన్ని*
*శుభ శుక్రవారంగా మార్చింది*
*యేసుక్రీస్తుని పునరుత్థానం!*
*మీ అందరికీ మంచి శుక్రవార దీవెనలు,*
*ఈస్టరు శుభాకాంక్షలు!*

# సిలువ లేకుండా కిరీటం



## ప్రథమ పంక్తి...

చారిత్రకంగా, క్రైస్తవ విశ్వాసంలో రెండు ముఖ్యమైన అంశాల మధ్య సున్నితమైన సంబంధబాంధవ్యాలు నెలకొని ఉన్నాయి. అవి, సిలువ – కిరీటం. సిలువ – క్రీస్తు పుట్టుకకు, సిలువపై ఆయన పడ్డ శ్రమకు ప్రతీకగా ఉంటూ ఉండగా కిరీటం– ఆయన పునరుత్థానానికి, ఆయన పట్టాభిషేకానికి, రాజ్యానికి రాజుగా ఆయన పాత్రకు ప్రతీకగా ఉన్నది. క్రైస్తవ విశ్వాసంలో ఈ రెండూ అవిభాగ భాగాలు.

యేసు తాను భూమ్మీద జీవించి నా జీవితంలో పరిచర్యలో కేవలం భౌతికపరమైన శ్రమను మాత్రమే పొందలేదు. కానీ, తిరస్కారాన్ని సైతం అనుభవించారు. ఆయన సొంత భూ సంబంధమైన కుటుంబమే, ఆయన నాయకత్వానికి సవాలు విసిరింది (యోహాను 7:3-5). ఆయన సొంత పట్టణం ప్రజలే ఆయనకున్న గుర్తింపును– పరిచర్యను అలక్ష్యం చేశారు (మార్కు 3:1-6). అనేకమంది అనుచరులు ఆయన్ని వదిలిపెట్టారు (యోహాను 6:60-71). ఆధ్యాత్మిక నాయకులు, ఇతరులు ఆయనను అవహేళన చేశారు (మత్తయి 27). ప్రాణస్నేహితులు మోసం చేశారు (మత్తయి 26:14). ఆయన తృణీకరించబడి, త్రోసి వేయబడి, అన్యాయంగా దండించబడ్డాడు (మార్కు 14:50; మత్తయి 26:69-74). అన్నిటినీ మించి, యేసు మూడు గొప్ప శోధనలను ఎదుర్కొనవలసి వచ్చింది (మత్తయి 4:1-11).

"రాళ్లను రొట్టెలుగా చేసుకోవాలని" అనే **మొదటి శోధన.** యేసు తన శక్తిని తానే ప్రశ్నించుకుంటూ, తన శక్తిని దుర్వినియోగపరుస్తూ, రాతిని రొట్టెగా మార్చుకుని, సిలువ లేకుండా వచ్చే కిరీటాన్ని తీసివేయాలని, వాస్తవంగా ప్రేరేపిస్తూ ఉన్నాడు సాతాను. అయితే యేసు అందుకు అవకాశం ఇవ్వలేదు. రొట్టెకు బదులుగా ఆయన దైవవాక్యాన్ని భుజించాడు.

"నిన్ను నీవు కిందపడి వేసుకో" అనే **రెండవ శోధన**. ప్రదర్శన ద్వారా ప్రఖ్యాతి పొందడం అనే శోధన ఇది". నీ దేవుడైన యెహోవాను శోధింపవలదు" అనే దైవ వాక్యాన్ని సూచిస్తూ క్రిందకు దుమకడానికి నిరాకరించారు. సిలువ లేకుండా కిరీటాన్ని తీసుకునే భారవంతమైన శోధనను అధిగమిస్తూ, తద్వారా లభించే చవకైన ప్రఖ్యాతిని పొందకుండా ఉండే దృఢ చిత్తాన్ని కలిగి ఉన్నారు, యేసు.

"నన్ను సేవించు" అనే **మూడవ శోధన.** సాతాను తన రాజ్యాల వైభవం అంతటినీ యేసుకు చూపించి, ఒక క్షణం మాత్రం తనకు సాగిలపడి, ఆరాధిస్తే అదంతా యేసు సొంతమవుతుందని తెలియజేశాడు. పేరు ప్రఖ్యాతలు, సంపద, అధికారాదులతో యేసును లొంగ తీసుకోవాలనుకునే మరో ప్రయత్నంలో సాతాను మరొకసారి విఫలమయ్యాడు. సిలువ లేకుండా కిరీటాన్ని తీసివేసే ఈ ప్రపంచపు తళుకు బెళుకులు యేసును ఆకర్షించలేకపోయాయి.

నేటికి కూడా అనేకమంది క్రైస్తవులు, ఈ ప్రపంచంలో ఇటువంటి శోధనలనే ఎదుర్కొంటున్నారు. అతి కొద్ది నిబద్ధతతో విజయం కావాలి పొందాలనుకుంటున్నారా సిలువ లేకుండా పరలోకం కావాలనుకుంటున్నారు. "కిరీటం కావాలి కానీ సిలువ అక్కర్లేదు. సిలువ లేని క్రైస్తవ్యం, కిరీటం లేని నిరుపయోగ క్రైస్తవ్యంగా చిట్టచివరి కి రుజువు అవుతుంది" అని క్రైస్తవ రచయితైన జేసీ రైలే అన్నారు.

అవును, సువార్త నేపథ్య కేంద్రకంగా సిలువ – కిరీటం మన మదిలో పెనవేసుకుని ఉన్నప్పుడు, సిలువ లేని పునరుత్థాన శిష్యత్వం ఏనాటికీ స్వాభావికమైనది కాదని, అది నిర్ణయపూర్వక అగత్యమనీ, దానిని తప్పక తెల ుసుకుని ఎంచుకోవాలి. ఈ లెంటు తరుణాన– సిలువను తీసుకొని, ఊహించనలవి కాని ఆత్మీయ ఆశీర్వాదాల ను అందుకోవాలని, యేసు మనలోని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నారు అని మనం నిరంతరం గుర్తుంచుకోవాలి!

**– జె.జె.హారిస్,** (సమాచార విభాగం).

## మిషనరీ ఆల్బం

## 374

సహోదరుడు జాన్ దినేష్ గారు 1982 జనవరి 26న తిరునల్వేలి జిల్లాలోని అంబసముద్రంలో గల మంజులాయ్ ఎస్టేట్‌లో నివసించే క్రైస్తవ దంపతులైన-శ్రీ మణి - శ్రీమతి ఎలిజిబెత్‌లకు ప్రథమ కుమారునిగా జన్మించారు. వివాహమైన పది సంవత్సరాల వరకు పిల్లలు పుట్టకపోవడంతో, ఆ దంపతులు దినేష్ జన్మించకముందే, ఆయనను మిషనరీగా సమర్పించాలని నిర్ణయించుకున్నారు. ఆయన తల్లిదండ్రులు ఆయనను ఆత్మీయంగా పెంచి పెద్ద చేశారు. ఏదైనా మంచి కంపెనీలో మేనేజర్ అవ్వాలనే ఉద్దేశంతో దినేష్ గారు బీకాం చదివి, ఎంబీఏ పట్టా పుచ్చుకున్నారు. ఉద్యోగాన్వేషణలో ఉన్న ఆయనతో దేవుడు, యిర్మీయా 1:5- "గర్భములో నేను నిన్ను రూపింపబడక మునుపే నేను నిన్ను ఎరిగితిని, నీవు గర్భము నుండి బయటపడక ముందే నేను నిన్ను ప్రతిష్ఠించుకుని జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని" అనే వాక్యం ద్వారా మాట్లాడారు. దైవ వాక్యానికి విధేయతను చూపుతూ ఆయన తనను తాను సంపూర్ణంగా పరిచర్యకు సమర్పించుకున్నారు. ఆ తర్వాత నెల్లాయ్ జిల్లాలోని షణ్ముఖపురం ప్రాంత బొద్దేపూర్లో, కొంతకాలం కాటచిస్ట్‌గా పనిచేశారు. ఆ తరువాత తిరునల్వేలి డయాసిస్‌లోని పురుషుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్‌గానూ, విక్రమసింహపురలో కాటచిస్ట్‌గానూ పని చేశారు. ఆ క్రమంలో ఆయన ఎఫ్ఎంపిబికి చెందిన కొన్ని ఫీల్డ్‌లను దర్శించే అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. ఆ సమయంలోనే డా.ఎమిల్ జెబసింగ్ గారు రచించిన- "మన్యథిల్ సేర అడుథాలే" (మందలో చేరని గొర్రెలు ఎన్నో) అనే పాట ద్వారా ఎంతో ప్రేరణను పొందారు. ఆ తర్వాత ఆయన ఎఫ్ఎంపిబి కేంద్ర కార్యాలయంలోని ఆర్థిక విభాగమందు ఒక సంవత్సరం కాలం పాటు పనిచేశారు. అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని ఎన్.ఐ.ఎం నందు మిషనరీ శిక్షణకై పంపబడ్డారు.

సోదరి బిన్నీ జ్ఞానం గారు 1982 ఏప్రిల్ 8న, ఈరోడ్‌లోని, పెరున్దురై టీచర్స్ కాలనీలో నివసించే క్రైస్తవ దంపతులైన శ్రీ.సమాధానం రాజ్ - శ్రీమతి రాజాత్తి దంపతులకు పెద్ద కుమార్తెగా జన్మించారు. చిన్నతనం నుండే ఆమె క్రైస్తవ ఆత్మీయ పోషణలో పెంచి పెద్ద చేయబడింది. ఆమె సేలం గణేష్ పెట్రోల్ నిర్వహించబడే ఎఫ్ఎంపిబి వార్షిక సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేవారు. బిషప్ హేబర్ కళాశాలలో, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతున్న కాలంలో ఆమె దైవ పిలుపును బట్టి తనను తాను సంపూర్ణకాల మిషనరీగా సమర్పించుకున్నారు. దేవుడు యోహాను సువార్తలోని 15:16 వాక్యమైన- "మీరు నన్ను ఏర్పరచుకొనలేదు కానీ, నేను మిమ్మును ఏర్పరచుకున్నాను" అనే వాక్యం ద్వారా ఆమె నిర్ణయాన్ని సమర్థించారు. ఆమె 2003లో ఎఫ్ఎంపిబి నందు చేరి, ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ నందు ఉన్న ఎన్ఐఎం నందు శిక్షణ తీసుకున్నారు. ఆ తర్వాత జార్ఖండ్‌లో మాల్టో పిల్లల అభివృద్ధి నిమిత్తం ఏర్పాటు చేయబడిన, పంథేని - సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మిషనరీ టీచరుగా నియామకం పొందారు. 2008 జనవరి 30 న దినేష్- బిన్నీలు వివాహం ద్వారా జత చేయబడ్డారు. వివాహానంతరం వారు గుజరాత్‌లో ఉన్న, జావ్డ-సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మిషనరీ టీచర్లుగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2009 నుండి 2011 వరకు అన్నిలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్లుగా పని చేశారు. ఆ తరువాత దైవ నడిపింపు ప్రకారం 2013 నుండి సితూరియ - పతర్కర్ మిషన్ ఫీల్డ్‌లకు పథనిర్దేశక మిషనరీలుగా వెళ్లి, అక్కడి జార్ఖండ్ రాష్ట్ర పువాంగ్ తెగ వారికి సువార్త చాటుతూ, సంఘాలు నాటే కార్యక్రమంలో ఉంటూ ఉన్నారు.

దేవుడు ఈ దంపతులను ఇద్దరు కుమార్తెలతో ఆశీర్వదించారు. 2008 జనవరి 28న పుట్టిన జె. అడెలిన్ బ్లెస్సీ అనే పాప, ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నది. 2012 అక్టోబర్ 28న పుట్టిన జె.ఆల్విన అనే పాప దొణావూ-ర్‌లోని సంతోష విద్యాలయం నందు ప్రస్తుతం 2వ తరగతి చదువుతున్నది.

ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోండి.



**జాన్ దినేష్ & బిన్నీ జ్ఞానం కుటుంబం**

# FINANCE DEPARTMENT

**Online Banking**

## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Venkatapuram

**Kindly contact us at: finance@fmpb.org, WhatsApp: 7904648270**

## FOR THE KIND ATTENTION OF SUBSCRIBERS AND SUPPORTERS

The Payment Gateway of State Bank of India through internet is enabled for the contributors of FMPB. You are requested to avail the facility to remit the money.

You are requested to inform the purpose for which the money you deposit through **FMPB SB COLLECT** website.

To enter the gateway, please type **'FMPB SB COLLECT Online subscription'** and provide other details to make your transaction complete. This will help us to know your identity immediately and respond quickly to send receipts and acknowledgements.




In google search type: **FMPB SB Collect**

it will show **State Bank Collect - Online SBI**

**Tick the box**

☑ (Click check box to proceed for payment)

**Proceed**

State of Corporate / Institution: Select **All India**

Type of Corporate / Institution:
Select **Religious Institutions**

**Go**

Religious Institutions Name: **Friends Missionary Prayer Band**

**Submit**

Select Payment Category: **Donations and subscriptions**

***Published by:*** S. Sutharsan Thomas Jeyaraj on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. Sutharsan Thomas Jeyaraj***